# జీవో నం. 36 చెల్లదని హైకోర్టు తీర్పు ఎప్పుడు ఇచ్చింది?




## ఫిబ్రవరి 10 తరువాయి

**1. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1969 ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ నినాదం ఇవ్వడం ఇదే తొలిసారి
2. పద్మారావు తన ప్రసంగంలో 12 ఏళ్ల నుంచి తెలంగాణ రక్షణలనే సాధించుకోలేని మీరు ప్రత్యేక తెలంగాణను ఎట్లా సాధించుకోగలరని ఆందోళనకారులకు సవాలు విసిరారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు **జవాబు : ఎ**

**వివరణ :** 1968, డిసెంబర్ 30న కొత్తగూడెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల 'ప్రవేశోత్సవ సభలో శాసనసభ మండలి అధ్యక్షుడు పిడత రంగారెడ్డి తెలంగాణ ప్రాంతీయ కమిటీ అధ్యక్షుడు జే చొక్కారావు పాల్గొన్నారు. వీరి రాకతో తెలంగాణ హక్కుల రక్షణ సమితి' ఊరేగింపు ప్రదర్శనలు చేసి 'ప్రత్యేక తెలంగాణ' నినాదాలు ఇచ్చారు. 1969 ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ నినాదం ఇవ్వడం ఇదే తొలిసారి.

- తెలంగాణ హక్కుల రక్షణ సమితి ఖమ్మం జిల్లా పరిషత్ అధ్యక్షుడు కొండల్‌రావు 'తెలంగాణ వారి కోసం రిజర్వ్ చేసిన ఉద్యోగాల్లో నియమాలకు విరుద్ధంగా నాన్ ముల్కీలను నియమించారు. వారిని తొలగించి ఈ ఉద్యోగాల్లో తెలంగాణ వారిని నియమించాలి' అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
- 'ఈ సందర్భంలో చొక్కారావు తన ప్రసంగంలో 12 ఏళ్ల నుంచి తెలంగాణ రక్షణలనే సాధించుకోలేని మీరు ప్రత్యేక తెలంగాణ ఎట్లా సాధించుకోగలరని' ఆందోళనకారులకు సవాలు విసిరారు. ఈ మాటలు తెలంగాణ వాదులను రెచ్చగొట్టాయి.

**2. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1964-65లో హైదరాబాద్ HNGO ను TNGOగా మదన్ మోహన్ మార్చారు
2. TNGO మొదటి అధ్యక్షుడు ఎస్ఎల్ఎన్ చారి

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : డి**

**వివరణ :**
- తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ - 1964-65లో కేఆర్ ఆమోస్ హైదరాబాద్ ఎన్జీవో
- యూనియన్‌ను తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్‌గా మార్చాడు

**టీఎన్‌జీవో యూనియన్**
- వ్యవస్థాపక అధ్యక్షుడు : కేఆర్ ఆమోస్ (1969 వరకు కొనసాగాడు)
- అసోసియేట్ ప్రెసిడెంట్+ఎస్ఎల్ఎన్ చారి (డిప్యూటీ తహసీల్దార్)
- 1968 నాటికి అనధికార లెక్కల ప్రకారం దాదాపు 22 వేల మంది స్థానికేతరులు తెలంగాణలో ఉద్యోగం పొందాలని కేఆర్ ఆమోస్ పేర్కొన్నాడు.

**3. రవీంద్రనాథ్ తొలిరోజు దీక్షలో కవిరాజ మూర్తితో పాటు పాల్గొన్న 9 ఏళ్ల అమ్మాయి పేరు ఏమిటి?**
ఎ) అనురాధ బి) అనూష
సి) రమ్య డి) సుమలత
**జవాబు : ఎ**

**వివరణ :** రవీంద్రనాథ్ తొలిరోజు దీక్షలో కవిరాజ మూర్తి (మున్సిపల్ వైస్‌చైర్మన్), అనురాధ అనే 9 సంవత్సరాల అమ్మాయి పాల్గొన్నారు. ఈ దీక్షకు మద్దతుగా తెలంగాణ రక్షణల ఉద్యమ సమితి అధ్యక్షుడు టీ పురుషోత్తమరావు, ప్రధాన కార్యదర్శి సంగంరెడ్డి, ఖమ్మం పట్టణ శాసన సభ్యుడు రజబ్ అలీ, వరంగల్ మున్సిపల్ కౌన్సిలర్ భగవాన్ దాస్ (సీపీఐ), ఇతర నాయకులు దీక్షలో పాల్గొన్నారు.

**4. కొలిశెట్టి రామదాసు గురించి కింది వాటిలో సరికానిది గుర్తించండి?**
ఎ) ఈయన ఖమ్మం జిల్లా ఇల్లందు గేటు కారేపల్లికి చెందినవాడు
బి) 1968లో ఇల్లందులో 20 మంది యువకులతో తెలంగాణ ప్రాంతీయ సమితిని ఏర్పాటు చేశారు
సి) తెలంగాణ ప్రాంతీయ సమితి మొదటి అధ్యక్షుడు ముత్యం వెంకన్న
డి) తెలంగాణ ప్రాంతీయ సమితి ఆధ్వర్యంలో కొలిశెట్టి రామదాసు దొంగ ముల్కీ సర్టిఫికెట్లు ద్వారా ఉద్యోగం పొందిన ఆంధ్ర ప్రాంతీయ లెక్కలు తీశాడు
**జవాబు : సి**

**వివరణ :**
- కొలిశెట్టి రామదాసు ఖమ్మం జిల్లా ఇల్లందు గేటు కారేపల్లికి చెందినవాడు
- 1968లో ఇల్లందులో 20 మంది యువకులతో కలిసి తెలంగాణ ప్రాంతీయ సమితిని ఏర్పాటు చేశారు

**తెలంగాణ ప్రాంతీయ సమితి**
- అధ్యక్షుడు - కొలిశెట్టి రామదాసు
- ప్రధాన కార్యదర్శి - ముత్యం వెంకన్న
- తెలంగాణ ప్రాంతీయ సమితి వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో దొంగ ముల్కీ సర్టిఫికెట్ల ద్వారా ఉద్యోగం పొందిన ఆంధ్ర ప్రాంతీయ లెక్కలు తీసింది
- ఈ సమితి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగులు తమ డిమాండ్ల సాధనకు ధర్నాలు, నిరాహార దీక్షలు నిర్వహించారు
- పరిస్థితులన్నింటిని గమనించిన కొలిశెట్టి రామదాసు ప్రత్యేక తెలంగాణను సాధిస్తేనే తమ ఉద్యోగాలు, నిధులు దక్కుతాయని భావించాడు.

**5. 1969, జనవరి 3న ఏపీ ఎలక్ట్రిసిటీ బోర్డ్ అటానమస్ బాడీ అయినందున ఇది పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ పరిధిలోకి రాదని కింది ఏ న్యాయమూర్తి తీర్పునిచ్చారు?**
ఎ) ఆవుల సాంబశివరావు
బి) కుప్పు స్వామి
సి) పింగళి జగన్మోహన్ రెడ్డి
డి) చిన్నప్ప రెడ్డి **జవాబు : బి**

**వివరణ :**
- కార్పొరేషన్లలో, స్వయం ప్రతిపత్తి ఉన్న సంస్థల్లో స్థానిక రిజర్వేషన్లు వర్తించవని ఏపీ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ అటానమస్ బాడీ అయినందున ఈ సంస్థ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ పరిధిలోకి రాదని 1969, జనవరి 3న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కుప్పు స్వామి స్థానికేతరులకు అనుకూలంగా తీర్పునిచ్చాడు
- ఈ తీర్పునకు వ్యతిరేకంగా కేటీపీసీ కార్మిక సంఘ కార్యదర్శి పీవీ గిరి నేతృత్వంలో/కార్మికులు ఉద్యమం చేపట్టారు

**6. 1969 ఉద్యమంలో వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించి కింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి.**
1. సీపీఎం పార్టీ - విశాలాంధ్రలో ప్రజారాజ్యం అనే నినాదం ఇచ్చింది
2. సీపీఐ పార్టీ - ప్రత్యేక తెలంగాణకు అనుకూలంగా నిలిచింది
3. జనసంఘ పార్టీ - ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించింది
4. స్వతంత్ర పార్టీ - ప్రత్యేక తెలంగాణకు సంపూర్ణ మద్దతు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 3, 4 సరైనవి
డి) పైవన్నీ సరైనవే **జవాబు : సి**

**వివరణ :**
- సీపీఎం : ప్రత్యేక తెలంగాణను వ్యతిరేరించింది. విశాలాంధ్రలో ప్రజారాజ్యం నినాదాన్ని ఇచ్చింది. కానీ తెలంగాణ రక్షణలు సమర్థంగా అమలు చేయాలని డిమాండ్ చేసింది
- సీపీఐ : సమైక్య రాష్ట్రాన్నే కోరుకుంది. కానీ తెలంగాణ రక్షణలు అమలు చేయాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని కమ్యూనిస్ట్ పార్టీ, దాని అనుబంధ సంస్థలు ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సమ్మె చేశాయి. రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని సీపీఐ పార్టీకి చెందిన రాజబహదూర్ గౌర్ హైదరాబాద్‌లో దాసరి నాగభూషణం విజయవాడలో నిరాహారదీక్ష చేశారు.
- ముగ్దూం మొహియుద్దీన్ తెలంగాణ ప్రాంతీయ సంఘానికి చట్టబద్ధత కోసం, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కోసం తమ పార్టీ డిమాండ్ చేయాలని సీపీఐ పార్టీ అంతర్గత సమావేశాల్లో తీర్మానం ప్రవేశపెట్టాడు.
- జనసంఘ్ పార్టీ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించింది. కాని జనసంఘ్ పార్టీ హైదరాబాద్ నగర్ కార్యదర్శి, ఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని మొదలుపెట్టారు .

**7. 1969, జనవరి 19న జరిగిన అఖిల పక్ష సమావేశంలో నిర్ణయాలకు సంబంధించి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నం. 36 గురించి కింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి.**
1. ఈ జీవో 1969, జనవరి 21న జారీ చేశారు
2. దీని ప్రకారం 1969, మార్చి 28లోపు తెలంగాణలోని స్థానికేతరులు అందరూ వెనక్కి పంపించబడతారు
3. ఈ జీవోపై 1969, జనవరి 31న ఇద్దరు మహిళలు కోర్టులో కేస్ వేశారు
4. 1969, ఫిబ్రవరి 3న జీవో చెల్లదని హైకోర్ట్ సింగిల్ జడ్జి చిన్నపరెడ్డి తీర్పునిచ్చారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 3, 4 సరైనవి డి) పైవన్నీ సరైనవే
**జవాబు : సి**

**వివరణ :**
- అఖిలపక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడానికి ప్రభుత్వం 1969, జనవరి 21న జీవో నం. 36ను జారీ చేసింది.
- ఈ జీవో నం. 36 ప్రకారం 1969, ఫిబ్రవరి 28లోపు తెలంగాణలోని స్థానికేతరులు అందరిని వెనక్కు పంపుతామని స్పష్టంగా పేర్కొన్నారు.
- ఈ జీవో నం. 36పై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎంటీ రాజు సంతకం చేసి అన్ని ప్రభుత్వ శాఖాధిపతులకు కాపీలను పంపించారు. జీవో నం. 36లోని ఆదేశాలను అమలుపరిచే బాధ్యతను రెవెన్యూ బోర్డు సభ్యులైన ఐజే నాయుడు, ఆర్ విఠల్ రావు (ఐఏఎస్) పర్యవేక్షిస్తారు. ఈ ఆదేశాలు సక్రమంగా అమలయ్యేలా చూసే బాధ్యత వీరిదే. వీరిద్దరి అధికార పరిధి కింది విధంగా ఉంటుంది.
- ఐజే నాయుడు : సచివాలయం, స్థానిక సంస్థలతో సహా హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని అన్ని కార్యాలయాలు
- ఆర్ విఠల్ రావు : తెలంగాణ జిల్లాలోని అన్ని స్థానిక సంస్థల కార్యాలయాలు హైదరాబాద్ సికింద్రాబాద్ మినహాయించి.
- జీవో 36 జారీ అయిన మరుక్షణం మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య మాట్లాడుతూ 'ఉద్యోగులను తరలించడం అంటే, కూరగాయలు మూటలను పార్సిల్ చేసినంత సులువు కాదని' జీవో నం. 36ను బహిరంగంగా వ్యతిరేకించాడు.
- జీవో నం.36ను హైకోర్టులో కేసు : ఈ జీవోను సవాలు చేస్తూ కొందరు ఆంధ్రా ఉద్యోగులు 1969, జనవరిలోనే హైకోర్టులో రిట్ దాఖలు చేశారు.
- అదేవిధంగా 1969, జనవరి 31న తెలంగాణకు చెందిన ఐదుగురు మహిళా ఉద్యోగినులు తమ భర్తలు ఆంధ్రావారని ఈ జీవో అమలు చేస్తే తమ కుటుంబాలు దెబ్బతింటాయని హైకోర్టులో రిట్ దాఖలు చేశారు
- 1969, ఫిబ్రవరి 3న హైకోర్టు సింగిల్ జడ్జి జస్టిస్ చిన్నపరెడ్డి ముల్కీ రూల్స్ చెల్లవు అని జీవో నం.36ను రద్దు చేస్తూ ఉత్తర్వులిచ్చాడు.

**8. ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోతే గానీ తెలంగాణ ప్రజలకు విముక్తి లేదు. ఇది ఇలా జరగనంత వరకు వారు కేంద్ర నాయకత్వానికి బానిసలుగా ఉన్న ఆంధ్రులకు బానిసలుగా ఉండిపోవడం జరుగుతుంది. బానిసలుగా జీవించడం కంటే మరణమే మేలని ప్రసంగించింది ఎవరు?**
ఎ) మర్రిచెన్నారెడ్డి
బి) బెజవాడ రాజగోపాలరెడ్డి
సి) కేవీ రంగారెడ్డి డి) ఎవరూకాదు
**జవాబు : సి**

**వివరణ :** మే 1న చార్మినార్ దగ్గర కేవీ రంగారెడ్డి చరిత్రాత్మకమైన ప్రసంగం
- 1969, మే 1న చార్మినార్ దగ్గర ఉన్న ఒక న్యాయవాది భవనంపై నుంచి కేవీ రంగారెడ్డి ప్రసంగిస్తూ ఎన్నో కష్టాలను అనుభవించిన తరువాత నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రజలు స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నారు.
- భూలోక స్వర్గాన్ని సృష్టిస్తామని ఆంధ్ర నాయకులు హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెట్టారు. ఏపీ నుంచి విడిపోతే గానీ తెలంగాణ ప్రజలకు విముక్తి లేదు. ఇది ఇలా జరగనంత వరకు వారు కేంద్ర నాయకత్వానికి బానిసలుగా ఉన్న ఆంధ్రులకు బానిసలుగా ఉండిపోవడం జరుగుతుంది. బానిసలుగా జీవించడం కంటే మరణమే మేలు అని కేవీ రంగారెడ్డి ప్రసంగించారు.

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



## విద్య, ఉద్యోగ సమాచారం

### కొచ్చిన్ షిప్‌యార్డ్‌లో...
**హుగ్లీ కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 12
- **పోస్టులు:** ప్రాజెక్ట్ ఆఫీసర్
- **విభాగాలు:** సేఫ్టీ, మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 24
- **వెబ్‌సైట్:** www.cochinshipyard.in

### బెల్‌లో...
**భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 15
- **పోస్టులు:** డిప్యూటీ మేనేజర్, సీనియర్ ఇంజినీర్
- **విభాగాలు:** ఆర్కిటెక్ట్, ఎలక్ట్రికల్, స్ట్రక్చరల్, ఎన్విరాన్‌మెంటల్, సివిల్, మెకానికల్
- దరఖాస్తు, చివరితేదీ, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** www.bel-india.in

### సీఎస్ఎంసీఆర్ఐలో..
**సీఎస్ఐఆర్- సెంట్రల్ సాల్ట్ అండ్ మెరైన్ కెమికల్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎస్ఎంసీఆర్ఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 15
- **పోస్టులు:** సెక్యూరిటీ ఆఫీసర్, జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్, జూనియర్ స్టెనోగ్రాఫర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 31
- **వెబ్‌సైట్:** www.csmcri.res.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్-డి : ఉద్యమచరిత్ర, ఇంటర్ సివిక్స్ మోడల్ పేపర్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# Inter 1st year COMMERCE Model paper

**PART-1**
**Tlme:3hrs Marks:100**

*SECTION-A*

**Answer ANY TWO of the following questions note xceeding 40 lines each. (2x10=20)**
1 Explain the advantages and disadvantages of partnership firm.
2 what is memorandum of association? Explain It's clauses.
3 what are the various factors that determine the selection of sources of finance

**SECTION-B**

**Answer ANY FOUR of the following questions note xceeding 20 lines each. (4x5=20)**
4 Define business? Explain It's characteristics features.
5 Explain the feaiures of Sole proprietorship.
6 what are the features of co-operative societies?
7 what are the source of short term finance?
8 Explain any five advantages of MNCs.
9 Define E-buslness. Explaln four benefits of E-business.


**SECTION-C**

**Answer ANY FIVE of the following questions not exceeding 5 lines each (5x2=10)**
10 what is profession?
11 what is entrepot trade.
12 Define Joint Hindu family business.
13 Deflne a Government company?
14 Who is a promoter?
15 What are Retained Earning?
16 Define working capital.
17 Define service enterprise.

**SECTION-D**

**I. Answer the following question 1x20=20**
18. From the Trial Balance of Raju Trader's, prepare Trading and profit and loss Account and Balance Sheet for the year ended 31-3-2020.

| Debit Balance | Amount | Credit Balances | Amount |
|---|---|---|---|
| Purchases | 75000 | Capita1 | 1,20,000 |
| Sa1es Return | 3200 | Sa1es | 1,47,500 |
| Wages | 5500 | Creditors | 62,000 |
| Salaries | 23,000 | Bank overdraft | 13,000 |
| Bank charges | 1500 | Bills payable | 40,000 |
| Insurance | 6500 | Discount | 1600 |
| Machinery | 80000 | Interest on Drawing | 2400 |
| Furniture | 45000 | | **3,86,500** |
| Cash at Bank | 31300 | | |
| Opening stock | 22000 | | |
| Bills Receivable | 29000 | | |
| Debtors | 50000 | | |
| Audit Fee | 2500 | | |
| Carriage | 1800 | | |
| Factory Rent | 800 | | |
| Carriage on sales | 2800 | | |
| Office Expenses | 5300 | | |
| Advertisement | 1300 | | |
| | **3,86,500** | | |



**Adjustments**:-
1.Closingstock Rs.34,500.
2. Outstanding wages Rs.500.
3. Depreciation on machinery 5%
4. Prepaid insurance Rs.1500
5. Provide for bad debts 5%

*SECTION-E*

**Answer ANY ONE of the following questions! 1x10=10**

**19. Prepare three column-cashbook from the following particulars.**
2020,Aug 1 Cash in hand 6,000
Cash at bank 10,000
2020,Aug 5 cash sales 1900
2020,Aug 7 Issued cheque to D-Mart 1800
Discount received 200
2020,Aug8 Received cash from sai traders 1850
Discount Allowed 150
2020,Aug14 cash with drawn from bank for Office use. 550
2020,Aug22 Cash purchases 600
2020,Aug29 Paid into bank 800
2020,Aug30 Salaries paid by cheque 2400
2020,Aug 31 Bank charges as per bank Passbook 50

**20. PassBook of a trader shows a balance of Rs.12,600. On comparing the passbook with the Cash Book. the following discrepancies were noted.**
i) Cheques deposited in bank but not Collected Rs.2100
ii) Cheque issued but not pre sented for payment Rs.1800
iii) Bank charges Rs.175
iv) Bank paid insurance Rs.1500
v). The Debtors paid directly into Bank account Rs.1200

*SECTION-F*

**Answer ANY TWO of the following questions. 2X5=10**
21. State any 5 advantages of accounting.
22. Explain the classification of accounts with Examples.
23. Prepare Jyothi account from the following.
2020, Jan 1 Amount due to Jyothi Rs.12000
2020, Jan 8 Goods purchased from Jyothi Rs.16000
2020, Jan 15 Goods Returned to Jyothi Rs.5000
2020, Jan 20 Cash Paid to Jyothi Rs.16000
2020, Jan 24 Goods purchased from Jyothi Rs.9000
30 Jyothi's account is settled by cheque with 10% discount.

**24. Enter the following transactions in the proper Subsidiary books.**
2021, Feb 1 purchased goods fromVarun - Rs.10,000
2021, Feb 3 purchased goods from Ramu - Rs. 4000
2021, Feb 8 - returned goods to Varun - Rs.300
2021, Feb-10 Purchased goods from Kamal - Rs.2000
2000- 15 returned goods to Ramu- Rs.500

**SECTION-G**

**Answer ANY FIVE of the following questions. 5X2=10**
25. What is Book-keeping?
26. What is an account?
27. Explain money measurement concept.
28. Journalise the following transactions.
2021, Jan 1 Mr.Prabas commenced business with Cash Rs.98000
2021, Jan 5 Purchased goods from suresh Rs.12000
2021, Jan 8 cash sales Rs.11000
2021, Jan 12 Paid rent by Cheque Rs.4000
29. Contra Entry.
30. Suspense Account.
31. Write the opening entry as on 1st April, 2020 from the following.
Debtors 16000
Creditors 12000
Bills Receivable 8500
Furniture 4500
Bank overdraft 5000
Machinery 30,000.
32. From the following balances prepar Trial Balance.

| Particulars | Rs. | Particulars | Rs. |
|---|---|---|---|
| Capital | 28000 | Purchases | 36000 |
| Bills Payable | 13000 | Sales | 40000 |
| Bills Receivable | 9000 | Sales Return | 1000 |
| Furniture | 35000 | | |

**(This is 32 Q.)**



**Ch. Sadanandam**
**Senior Faculty**
**Godavarikhani**

## ప్రభుత్వ ఖాతాల కమిటీ




- ఇది పార్లమెంటరీ కమిటీల్లో అతి ప్రాచీనమైన కమిటీ. ఈ కమిటీని 1921లో ఏర్పాటు చేశారు. ఇది పార్లమెంటరీ సంయుక్త కమిటీ. ఇందులో మొత్తం 22 మంది సభ్యులుంటారు. 15 మంది లోక్‌సభ నుంచి, ఏడుగురు రాజ్యసభ నుంచి ఆయా సభల సభ్యులచే నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఒక సంవత్సర కాలానికి ఎన్నికవుతారు.
- సాధారణంగా రెండు సంవత్సరాల వరకు కొనసాగుతారు. మంత్రులు ఈ కమిటీల్లో ఉండటానికి అర్హులు కారు. ఈ కమిటీ చైర్మన్‌ను లోక్‌సభ స్పీకర్ నియమిస్తారు.
- 1967లో ప్రారంభమైన సంప్రదాయం ప్రకారం లోక్‌సభలో ప్రతిపక్ష పార్టీకి చెందిన ఒక సభ్యుడిని చైర్మన్‌గా నియమిస్తున్నారు.

**ప్రభుత్వ ఖాతాల కమిటీ-విధులు**
- కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలను ఆధారంగా చేసుకొని కింది అంశాలను పరిశీలిస్తుంది.
- ఖాతాల్లో చూపిన వ్యయం, చట్టబద్ధంగా ఉద్దేశించిన అంశాల కోసం ఖర్చు పెట్టారా లేదా అని పరిశీలించడం.
- పార్లమెంటు ఆమోదించిన ఉపకల్పన బిల్లును అనుసరించి ప్రభుత్వ వ్యయం ఉన్నదో లేదో పరిశీలించడం.
- పునర్వ్యయం నిబంధనల మేరకు అర్హత కలిగిన అధికారుల ఆజ్ఞానుసారంగా జరిగిందో లేదో పరిశీలించడం.
- ప్రభుత్వ, స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఇచ్చిన నివేదికలను పరిశీలించడం.
- ఈ కమిటీకి సాంకేతిక, ఇతరత్రా సలహాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అందిస్తారు. అందుకే ఇతన్ని ఈ కమిటీకి స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా, తత్వవేత్తగా పరిగణిస్తారు.